## పత్తి చేనులో పసికందు కలకలం



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్:** కాగజ్‌నగర్ మండలం వల్ల గొండ గ్రామపంచాయతీ పరిధిలోని సీతానగర్ శివారులో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. పత్తి చేనులో ఓ పసికందును గుడ్డలో కట్టి పడేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. ఉదయం వ్యవసాయ పనుల కోసం వెళ్లిన గ్రామస్తులకు చేనులో శిశువు ఏడుపు వినిపించడంతో వారు వెంటనే ఆ దిశగా వెళ్లి పరిశీలించారు. అక్కడ గుడ్డలో కట్టబడిన పసికందును గుర్తించి షాక్‌కు గురయ్యారు. అనంతరం వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని శిశువును సురక్షితంగా బయటకు తీసి సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శిశువు ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అనంతరం శిశువును సంరక్షణలోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పసికందును అక్కడ వదిలివేసిన గుర్తుతెలియని వ్యక్తుల కోసం గాలిస్తున్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తు న్న ట్రాక్టర్ సీజ్



**ఉద్యమ కెరటం, గంభీరావుపేట:** గంభీరావుపేట మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై పి.అనిల్ కుమార్ తెలిపారు.

శనివారం ఉదయం సాధారణ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో మండల కేంద్రంలో ఉన్న పెద్ద కాలువ ప్రాంతంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న గంభీరావుపేటకు చెందిన టీఎస్ 23 టీ 7337 నెంబర్ గల ట్రాక్టర్‌ను గుర్తించిన్నట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి, సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



**ఉద్యమ కెరటం, గంభీరావుపేట:** గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలోని మానేరు నిజామే మస్జీద్‌లో మస్జీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ ఆధ్వర్యంలో రంజాన్ ఈదుల్ ఫితర్ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పవిత్ర రంజాన్ నెల ముగింపు సందర్భంగా ఈద్ పండుగను గ్రామ ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ముస్లి ం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నమాజ్ అనంతరం మస్జీద్ ఇమామ్ మహమ్మద్ తాలీం ఖుత్బా ప్రసంగం చేసి, రంజాన్ నెలలో ఉపవాసాల ద్వారా పొందిన ఆత్మశుద్ధి, సహనం, దానం వంటి సద్గుణాలను జీవితంలో కొనసాగించాలని సందేశం ఇచ్చారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా షేక్ షబ్బీర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదేవిధంగా ఈద్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ సమాజంలో ఐక్యతను బలపరచడం తమ లక్ష్యమని తెలిపారు.

## వాణిజ్య అవసరాలకు డొమెస్టిక్ సిలిండర్ల వినియోగం

- విజిలెన్స్ దాడులు
- సిలిండర్లు స్వాధీనం, ఒకరిపై కేసు నమోదు



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** జిల్లాలో గృహ అవసరాల కోసం ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై అధికారులు ఉక్కుపాదం మోపారు. జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో సివిల్ సప్లై, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. తనిఖీల సందర్భంగా గృహ వినియోగానికి మాత్రమే అనుమతించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు వాణిజ్య కార్యకలాపాల్లో వినియో గిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగిస్తున్న సిలిండర్ల ను స్వాధీనం చేసుకున్నారు. టీచర్స్ కాలనీ రోడ్ నం.16లోని ఓ ప్రాంగణంలో రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులు బాదం మిల్క్, ఐస్‌క్రీమ్, వివిధ రకాల స్వీట్ల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో బయ టపడింది. ఈ కేంద్రంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల స్థానంలో తక్కువ ధరకు లభించే గృహ వినియోగ సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్నట్లు గుర్తిం చారు. పక్కా సమాచారంతో నిర్వ హించిన ఈ దాడుల్లో అక్కడ పెద్ద సంఖ్యలో డొమెస్టిక్ సిలిండర్లు వినియో గంలో ఉన్నట్లు తేలడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. స్థానికంగా గ్యాస్ సిలిండర్లను నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న ఓ వ్యక్తిపై అధికారులు చర్యలు తీసుకున్నారు. ఉదయం నిర్వహించిన తనిఖీలలో అతను గృహ సిలిండర్లను తన వ్యాపార కార్యకలాపాల్లో వినియోగిస్తున్నట్లు నిర్ధారణ కావడంతో, అతనిపై 6A సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాయితీపై అందించే గృహ గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వ్యాపార సంస్థల్లో వినియోగించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు. వినియోగదారులు నిబంధనలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ భూస మహేష్, సివిల్ సప్లై అధికారులు ఉన్నారు.

## డొమెస్టిక్ సిలిండర్ల దుర్వినియోగంపై కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు తగినంత గ్యాస్ నిల్వలో ఉండటంతో సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ కొరతపై వ్యాపిస్తున్న పుకార్ల ను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అనవసర భయాందోళనలకు లోనై పానిక్ బుకింగ్‌లు చేయడంతో ఇతర వినియోగదారులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. బుకింగ్ చేసిన వినియోగదారులకు నిర్ణీత గడువులోపు డోర్ డెలివరీ ద్వారా సిలిండర్లు అందజేయబడుతున్నాయని తెలిపారు.గ్యాస్ సిలిండర్ కోసం ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, అవసరమైనప్పుడు మాత్రమే బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం రాయితీపై గృహ అవసరాలకు అందిస్తున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ను వాణిజ్య అవసరాలకు మళ్లించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇప్పటికే నిబంధనలు ఉల్ల ంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ గ్యాస్ వినియోగాన్ని అరికట్టేందుకు విజిలెన్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరా, డెలివరీలో ఆలస్యం, ఇతర సమస్యలు ఎదురైతే ప్రజలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని సూచించారు. ఇందుకోసం టోల్ ఫ్రీ నం. 1800 425 1939 అందుబాటులో ఉందని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మకుండా అధికారిక సమాచారం ఆధారంగా మాత్రమే స్పందించాలని, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

- మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, హిందూ సోదరులు
- ఈద్గాల వద్ద హత్నూర పోలీసుల బందోబస్తు



**ఉద్యమ కెరటం, హత్నూర:** పవిత్ర రంజాన్ మాసాన్ని నియమనిష్టలతో గడిపిన ముస్లిం సోదరులు హత్నూర మండల వ్యాప్తంగా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతూ శనివారం రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు(రోజా) ముగించుకుని నెలవంక దర్శనంతో ముస్లిం మైనార్టీ సోదరులు పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొత్త దుస్తులు ధరించి సుగంధ ద్రవ్యాలు అద్దుకొని అల్లాహ్ నామస్మరణతో ఈద్గాల వద్దకు చేరుకొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్–ఉల్–ఫితర్ నమాజ్ అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్‌అంటూ శుభాకాంక్షలు చెప్పుకోవడంతో పండుగ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి ముస్లి ం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఈద్గాల వద్ద ప్రార్థనలు శాంతియుతంగా జరిగేలా పర్యవేక్షించారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా హిందూ సోదరులు ఈ వేడుకల్లో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ గంగా– జమున తెహజీబ్ లా మతసామరస్యం చాటుకున్నారు. స్నేహితుల ఆహ్వానం మేరకు ఇంటికి వెళ్లి షీర్ ఖుర్మా వంటి తీపి వంటకాలను ఆస్వాదిస్తూ ముస్లిం సోదరులతో కలిసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

## మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత



**ఉద్యమ కెరటం, గుడిహత్నూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలతో పాటు, మైనారిటీల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గ ఇంచార్జీ ఆడే గజేందర్ అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా షేక్త ఉస్మాన్ ఆహ్వానం మేరకు శనివారం గుడిహత్నూర్ మండలకేంద్రంలో నాయకులు, కార్యకర్తలతో హాజరై వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రంజాన్ కేవలం పండుగ మాత్రమే కాదని, ఆత్మ శుద్ధి చేసుకునే పవిత్ర మాసమని పేర్కొన్నారు. గుడిహత్నూర్ మండలంలో త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి అన్ని గ్రామాల ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అన్నారు. అదేవిధంగా నిరుపేదలకు మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు అందేలా కృషిచేస్తానన్నారు. ఈ కార్య క్రమంలో బోథ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, సద్దాం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ససానే మాధవ్, అర్షద్, ఆడే క్రాంతి, ఆడే జైపాల్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీకర్ గౌడ్, మాన్కాపూర్ ఉప సర్పంచ్ సుశీల్, మారుతి, ముస్తఫా, పిరాజి, సింగారి క్రాంతి, ఉస్మాన్, బాలేరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఈదుల్ ఫితర్ నమాజ్





- **తన స్వగ్రామంలో వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మత్ ఉల్లా హుస్సేని**

**ఉద్యమ కెరటం, గంభీరావుపేట:** గంభీరావుపేట పట్టణంలోని ఈద్గాలో ఈదుల్ ఫితర్ నమాజ్ ఉదయం 9.30 గంటలకు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని అల్లాహ్‌కు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ నమాజ్, ఖుత్బాను జామే మస్జిద్ ఖతీబ్, ఇమామ్ హాఫిజ్ అబుల్ కలాం నిర్వహించారు. తన ప్రసంగంలో పవిత్ర రమజాన్ మాసపు ప్రాముఖ్యతను వివరించి, తక్వా, సహనం, సోదరభావం వంటి విలువలను జీవితంలో కొనసాగించాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మత్ ఉల్లా హుస్సేని తన స్వగ్రామమైన గంభీరావుపేటకు విచ్చేసి ఈద్ నమాజ్‌లో పాల్గొన్నారు. ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని, సమాజంలో సౌహార్దతను పెంపొందించాలని పిలుపునిచ్చారు. మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని హామీ ఇచ్చారు. నమాజ్ అనంతరం దేశం, సమాజం శాంతి, భద్రత, అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈద్గా ప్రాంగణంలో భక్తులు ఒకరికి ఒకరు ఈద్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈద్గా నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఘనంగా రంజాన్ పర్వదినం



**ఉద్యమ కెరటం, తాండూర్:** తాండూర్ మండలంలో రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు. తాండూర్ జామా మసీదులో ఇమామ్ అబ్దుల్ కరీం సాబ్, ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. తంగళ్ళపల్లి మజీద్, మహమ్మదీయ మజీద్, ఐబి మజీద్ లలో వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా మసీదుల వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఎస్ బానయ్య, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, తాండూర్ సర్పంచ్ ముడిమడుగుల సురేష్, ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, వివిధ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయా మజీద్ ల వద్ద తాండూర్ సీఐ ఎన్ దేవయ్య, ఎస్సై కే ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

- **కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట దయానంద్**
- **సత్తుపల్లిలో ఘనంగా రంజాన్ ప్రార్థనలు**



**ఉద్యమ కెరటం, సత్తుపల్లి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ అన్నారు. పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని సత్తుపల్లి పట్టణంలోని జవహర్ నగర్ ఈద్గా వద్ద శనివారం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికీ అందుతాయని స్పష్టం చేశారు. సత్తుపల్లి రాజకీయ చరిత్రలో మొట్టమొదటిసారిగా ముస్లిం మహిళ రిహానా బేగం కమల్ పాషాను మున్సిపల్ చైర్మన్‌గా నియమించడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని, త్వరలోనే షాదీఖానా, ఈద్గా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీని అన్నిరంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత, కౌన్సిలర్లు గ్రాండ్ మౌలాలి, హకీమ్, షరీఫ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్ల గుళ్ల నరసింహారావు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# త్వరలోనే మండల నాయకుల నియామకాలు

- **కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నరేష్ జాదవ్**



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగానికి సంబంధించిన మండల స్థాయి నాయకుల నియామకాలను త్వరలో చేపడతామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీతోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మండల స్థాయి ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలపై ముందుండి పోరాడాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ఎస్సీ విభాగం చైర్మన్ కవంపల్లి సత్యనారాయణ మార్గదర్శకత్వంలో, జిల్లా అధ్యక్షుడు నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో కొత్త ఎస్సీ సెల్ మండల అధ్యక్షుల నియామకాలు త్వరలో చేపడతామని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ విభాగం నాయకులు దుర్గం శేఖర్, ఆర్టీఏ మెంబర్ దూడ రాజేశ్వర్, కొత్తూరి లక్ష్మణ్, బిక్కీ గంగన్న, మేకల జితేందర్, పుంద్ర నర్సింలు, నడుకుంటి ప్రభాకర్, కె.లస్మన్న, పొట్ట అశోక్, ఆశన్న, అదవాలే రేఖ, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# న్యాక్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**ఉద్యమ కెరటం, తాండూర్:** నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో న్యాక్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా న్యాక్ ఇంచార్జీ నీర్ల తిరుపతి ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్సక్షన్ (న్యాక్)లో ఎంఈపీ (మెకానికల్, ఎలక్ట్రికల్, ప్ల ంబింగ్) కోర్సులో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ సమయంలో స్టేషనరీ, యూనిఫాం, భోజనం, వసతి ఉచితంగా అందజేస్తారని తెలిపారు. హైదరాబాద్ లోని కొండాపూర్ (హైటెక్స్ సిటీ పక్కన) వద్ద గల న్యాక్ క్యాంపస్ లో ఈ శిక్షణ ఉంటుందని వివరించారు. ఈనెల 23 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇతర వివరాల కోసం సెల్:9182609245 ను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



**ఉద్యమ కెరటం, వేంసూరు:** వేంసూరులోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఇమామ్ రంజాన్ పర్వదిన ప్రాముఖ్యతను వివరించారు. నమాజ్, ఫితరా, జకాత్, రోజా, తరావీ నమాజ్ వంటి ఆచారాల మహత్తును తెలియజేస్తూ, కరుణామయుడు అల్లా పట్ల భక్తి భావంతో ఉండాలని సూచించారు. నమాజ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఇమామ్ షేక్ ముఫ్తేజుల్ సూచించారు. అనంతరం ప్రత్యేక దువా నిర్వహించి, పాపాలను క్షమించాలని, స్వర్గలోక ప్రాప్తి కలగాలని ప్రార్థించారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



**ఉద్యమ కెరటం, సొనాల:** ఆలయాల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. వారం రోజుల క్రితం ఇచ్చిన హామీ మేరకు సొనాల మండలం సాకెర గ్రామంలోని మందిరానికి మెట్ల నిర్మాణ పనులకు రూ.2.50 లక్షల నిధులతో భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. గత వారం సాకెర గ్రామంలో జరిగిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో మందిరానికి వెళ్లేందుకు మెట్లు నిర్మిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని శనివారం పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. స్థానిక సర్పంచ్ జాదవ్ మోతి సింగ్‌తో కలిసి భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, బోథ్ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్, ఉప సర్పంచ్ రాథోడ్ భీంరావు, గ్రామ నాయక్ జాదవ్ శ్రవణ్, కరోబారి ఆడే రవీందర్, డావ్ పండిత్ పవర్, మాజీ ఎంపీటీసీ రాయలు, పూజారులు గౌతం మహారాజ్, శ్రీరాం మహారాజ్, నాయకులు రామచందర్, నానాజీ, బారె నాగేందర్, బొజ్జ సాయన్న, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, ఎండి సద్దాం, చందు, చౌహాన్ మోతీలాల్, జాదవ్ నరేందర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కెరటం


# రంజాన్ పండుగ వేడుకల్లో జిల్లా కలెక్టర్



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ కలీంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో గల ఆయన నివాసానికి వెళ్లిన కలెక్టర్ అబ్దుల్ కలీం కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలీం కలెక్టర్‌కు ఘనస్వాగతం పలికారు. రంజాన్ పర్వదిన ప్రత్యేకతలను అబ్దుల్ కలీం కలెక్టర్ కు వివరించారు. అనంతరం ముస్లిం సోదరుల పవిత్ర పండుగ ప్రాముఖ్యత, జిల్లాలో కొనసాగుతున్న మత సామరస్య వాతావరణంపై పరస్పరం చర్చించారు. పండుగ సందర్భంలో కలెక్టర్ స్వయంగా నివాసానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలపడం పట్ల అబ్దుల్ కలీం కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ కోసం కృషి చేసిన కార్యకర్త లకు గుర్తి ంపు

## పరస్పర సన్మానాలు



**ఉద్యమ కెరటం, ఇచ్చోడ:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తను గుర్తించి పార్టీ ప్రోత్సహిస్తుందని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నికైన కొమరం కోటేశ్ శనివారం ఆడే గజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన బాధ్యతలు చేపట్టిన కొమరం కోటేశ్‌ను గజేందర్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఆ క్రమంలోనే కొమరం కోటేశ్‌ను ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# డీసీసీ అధ్యక్షుడికి సన్మానం



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** రంజాన్ పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఘన సన్మానం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఫిరోజ్ ఆధ్వర్యంలో శనివారం రాంనగర్లో జిల్లా అధ్యక్షుడు నరేష్ జాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, 40వ వార్డు కౌన్సిలర్ చరణ్ గౌడ్‌ను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సౌహార్ద వాతావరణంలో సమావేశమయ్యారు. రానున్న రోజుల్లో బోథ్, ఆదిలాబాద్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి సమన్వయంతో పనిచేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ మంట సామాన్యుడికి అందని ద్రాక్ష

- సత్తు పల్లిలో దళారుల చేతుల్లో సిలిండర్లు
- బుకింగ్ అయినా అందని వైనం.. రూ.2 వేలు ఇస్తే నే డెలివరీ..?
- మాఫియాలా మారిన గ్యాస్ ఏజెన్సీ తీరు
- పట్టించుకోని అధికారులు




**ఉద్యమ కెరటం, సత్తుపల్లి:** పేదవాడి పొయ్యిలో గ్యాస్ కష్టాలు మంటలు పుట్టిస్తున్నాయి. సత్తుపల్లి , వేంసూరు మండ లాల్లో గ్యాస్ సిలిండర్ల పంపిణీ అక్ర మాలకు నిలయంగా మారింది. సామాన్య ప్రజలకు గ్యాస్ బండ అందని ద్రాక్షలా మారుతుంటే, దళారులు మాత్రం యథేచ్ఛగా బ్లా క్ మార్కెట్ దందా సాగి స్తున్నారు. డీఏసీ కోడ్ వచ్చినా సిలిండర్ ఇవ్వడం లేదని, ఏజెన్సీ యాజమాన్యం కుమ్మక్కై గ్రామాల్లో సొంత మనుషులను ఏర్పాటు చేసుకుని అక్రమ వసూళ్ల కు పాల్పడుతోందని వినియోగ దారులు మండిపడుతున్నారు.

**దళారుల గుప్పిట్లో పంపిణీ..**

గ్రామాల్లో కొంత మంది వ్యక్తులు గ్యాస్ పుస్తకాలను సేకరించి, బల్క్ బుకింగ్స్ చేస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. అత్యవసరమైన వారికి ఒక్కో సిలిండర్‌ను రూ.2వేల వరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే మూడు రేట్లు అధికంగా వసూలు చేస్తున్నా, సంబంధిత గ్యాస్ ఏజెన్సీ మాత్రం 'చీమ కుట్టినట్లు' కూడా వ్యవహరించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.. సామాన్యుల ఇక్కట్లు**

గ్యాస్ పంపిణీలో ఇంత బహిరంగంగా అక్రమాలు జరుగుతున్నా, పౌర సరఫరాల శాఖ అధికారులు కనీసం అటువైపు చూడ టం లేదనే విమర్శలు వినిపి స్తు న్నాయి. గ్యాస్ బుక్ అయినా ఎన్ని రోజులకు సిలిండర్ ఇవ్వాలి..? అక్ర మాలు జరిగితే ఎవరికి ఫిర్యాదు చేయాలి..? అనే విషయాలపై సామా న్యులకు అవగాహన లేకపోవడాన్ని దళారులు పెట్టుబడిగా మార్చు కుంటు న్నారు. సత్తుపల్లిలోని సదరు గ్యాస్ ఏజెన్సీపై తక్షణమే విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వేంసూరు, సత్తు పల్లి మండల ప్రజలు డిమాండ్ చేస్తు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు సామాన్య ప్రజలకు గ్యాస్ బండలు అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచెయ్యి



**ఉద్యమ కెరటం, బెల్లంపల్లి:** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి చూపిందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్డీఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ విమర్శించారు. శనివారం బెల్ల ంపల్లి లో ఆయన మాట్లా డారు. మొత్తం రూ.3,24,234 కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం రూ.26,674 కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి విద్యకు కేటాయించిన నిధులు 8.22 శాతం మాత్రమేనని పేర్కొన్నారు. గత 2025–26 ఆర్థిక సంవత్సరంలో 7.6 శాతం కేటాయించగా, ఈసారి కేవలం 0.6 శాతం మాత్రమే పెరిగిందని చెప్పారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత విద్యా కమిషన్ 18 శాతం నిధులు కేటాయించాలని సిఫారసు చేసినప్పటికీ వాటిని అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండటం, సర్టిఫికెట్లు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు మౌలిక సదుపాయాల కొరతతో విద్యార్థులు కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బడ్జెట్‌లో విద్యారంగానికి నామమాత్ర కేటాయింపులు చేయడం విద్యా వ్యవస్థను బలహీనపరిచే చర్యగా ఆయన అభివర్ణించారు.

# సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలి





**ఉద్యమ కెరటం, హత్నూర:** ప్రతిఒక్కరు సోదర భావంతో కలిసిమెలిసి జీవించాలని ముస్లిం మత గురువు మౌలానా ముఫ్తీ మహ్మద్ అబ్దుల్ బారి అన్నారు. శనివారం మండల కేంద్రం హత్నూర గ్రామంలోని ఈద్గా వద్ద రంజాన్ ఈద్–ఉల్–ఫితర్ పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు శాంతి, కరుణ, దయ, సేవా మార్గంలో నడుచుకోవాలని సూచించారు. రంజాన్ పర్వదిన విశిష్టతను వివరించడంతో పాటు అల్లాహ్ గొప్పతనం, ఖురాన్ పవిత్రత, మహమ్మద్ ప్రవక్త బోధనలను వివరించారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. రంజాన్ పర్వదినం సోదరభావం, శాంతి, కరుణ, క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు.

# పండగలు మత సామరస్యానికి ప్రతీక

- రంజాన్ వేడుకల్లో కంది శ్రీనివాస్



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** పండగలు మత సామరస్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం సోదరుల కుటుంబాల ఆహ్వానం మేరకు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆతిథ్యం స్వీకరించి స్థానికులతో ఆప్యాయంగా మాట్లాడారు. అనంతరం పలువురిని శాలువాలతో సత్కరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలను పరస్పరం గౌరవిస్తూ అందరూ కలిసి జరుపుకోవడం భారతీయ సంస్కృతిలోని మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్, లోక ప్రవీణ్ రెడ్డి, కళ్యెం నరేందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

